

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 171,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శనివారం , తేదీ : 24-10-2026

మారుమూల గ్రామం నుంచి పారా అథ్లెటిక్స్‌లో

ప్రపంచ విజేతగా - దీప్తి జీవాంజి సక్సెస్ స్టోరీ



జీవాంజి దీప్తి పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకంతో సత్తాచాటిన తెలుగమ్మాయి.
అర్జున అవార్డు గ్రహీత. మరోసారి దేశం గర్వించేలా చేసింది ఈ యువ క్రీడా కెరటం.

ఢిల్లి : జీవాంజి దీప్తి పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకంతో సత్తాచాటిన తెలుగమ్మాయి. అర్జున అవార్డు గ్రహీత. మరోసారి దేశం గర్వించేలా చేసింది ఈ యువ క్రీడా కెరటం. ఇటీవల జపాన్ వేదికగా జరిగిన పారాలింపిక్స్ లో మిగతా..2లో

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు.
తుమ్మిడిహెట్టి, డిండి, అచ్చంపేట ప్రాజెక్టులపై చర్చించారు.
తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో
చర్చలకు సిద్ధం కావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.
తుమ్మిడిహెట్టి బ్యారేజీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 23: ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి, డిండి, అచ్చంపేట ప్రాజెక్టులపై చర్చించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మిగతా..2లో

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి



- ★దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- ★రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- ★కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
- ★కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ★ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

హైదరాబాద్: దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని,

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి

- దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
- హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన
- నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటు
- సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని సీఎం వెల్లడి



పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ మిగతా..2లో

హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు

ఈనెలాఖరులోగా లబ్ధిదారుల

ఎంపిక పూర్తి చేయాలి



- క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.
- లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించాలని సూచించారు.

హైదరాబాద్: హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో డబుల్ బెడ్ రూమ్

రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు..

శశీ థరూర్ కౌంటర్



- ★కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై బీజేపీ దృష్టి సారించింది కాబట్టే ఆయనను చెడ్డ వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు.
- ★రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు.. శశీ థరూర్ కౌంటర్

ఢిల్లి : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై బీజేపీ దృష్టి సారించింది కాబట్టే ఆయనను చెడ్డ వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు.

దేశం ముందు వాస్తవాలు పెట్టండి'

మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు

చైనా పాలసీపై తీవ్ర విమర్శలు

- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని, ఇకనైనా ప్రధానమంత్రి మోదీ దేశం ముందుకు వచ్చి అసలు వాస్తవాలు ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.



ఢిల్లి : అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైన్యంతో కొనసాగుతున్న ఘర్షణలపై ప్రధాని మోదీ, కేంద్రం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ముఖ్యంగా భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని, ఇకనైనా ప్రధానమంత్రి మోదీ దేశం ముందుకు వచ్చి అసలు వాస్తవాలు ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. మిగతా..2లో

- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు
- 'గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి.

ఢిల్లి:: విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి

వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి



దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. మిగతా..2లో

ఏపీకి తుపాను ముప్పు - బంగాళాఖాతంలో

అల్పపీడనం, భారీ వర్షాల హెచ్చరిక



- ★బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈనెల 26 నాటికి తుపానుగా మారనుంది.
- ★దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

అమరావతి: రాష్ట్రానికి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న మూడు రోజుల్లో మరింత బలపడి కోస్తాంధ్ర తీరానికి చేరే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

ముగిసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక సమావేశం

- చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో చర్చలు
- రెబల్స్ సమస్యను పరిష్కరించి, సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్ణయం





అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది. సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తలెత్తిన తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమిలోని మూడు పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల అనంతరం క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై నేతలు సమీక్షించారు. ముఖ్యంగా, పలుచోట్ల రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో వారిని బుజ్జగించి, నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా పోటీ నుంచి తప్పించేలా చూడాలని నిర్ణయించారు. మిత్రపక్షాలు పూర్తి సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎక్కడా ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. అదేవిధంగా, ఫేక్ వాట్సాప్ గ్రూపుల ద్వారా జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా వీరి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

అల్లూరి జిల్లాలో రేకుల షెడ్డు కింద

విద్యార్థుల చదువులు



- రేకుల షెడ్డు కింద చదువులు.. స్పందించిన మంత్రి లోకేశ్
- డూంబ్రిగూడ మండలానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్
- పాఠశాల భవనాన్ని తక్షణమే బాగుచేయాలని అధికారులకు ఆదేశం

అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాఠశాల భవనం లేక విద్యార్థులు రేకుల షెడ్డు కింద చదువుకుంటున్న దుస్థితిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం
తిప్పే రోజులు వస్తున్నాయి

ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నివుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహారాష్ట్రలో ముంపు ప్రభావం, నీటి లభ్యతపై నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీరు కేటాయించాలని, అచ్చంపేట ఎత్తిపోతలకు 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదులకు అదనంగా 0.6 టీఎంసీల నీరు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాలమూరు ప్రాజెక్టు నీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పంప్‌హౌస్‌లు, పంపులు, ఇతర వ్యవస్థల పనులు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

అల్లూరి జిల్లాలో రేకుల షెడ్డు కింద విద్యార్థుల చదువులు

పాఠశాల భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలంలోని ఓ పాఠశాలలో సరైన భవన సదుపాయం లేదు. దీంతో అక్కడి విద్యార్థులు ఓ తాత్కాలిక రేకుల షెడ్డు కింద కూర్చొని చదువుకోవాల్సి వస్తోంది. ఈ హృదయవిదారక దృశ్యాలను ఓ యువకుడు వీడియో తీసి, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'శ' (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశాడు. ఈ వీడియో కొద్ది సమయంలోనే వైరల్‌గా మారి, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి తెచ్చింది. ఈ పోస్ట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేశ్, సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న కష్టాలపై ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల భవనాన్ని తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యపై మంత్రి లోకేశ్ వేగంగా స్పందించి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

ఏపీకి తుపాను ముప్పు - బంగాళాఖాతంలో
అల్పపీడనం, భారీ వర్షాల హెచ్చరిక

దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 26న తుపానుగా : ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. రేపటికి అదే ప్రాంతంలో ఇది వాయుగుండంగా మారనుంది. ఎల్లుండికి తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందుతుంది. ఆ తర్వాత మరింతగా బలపడి ఈనెల 26వ తేదీ ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తుపానుగా మారిన తర్వాత రెండు రోజుల్లో ఇది ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాయలసీమలో భారీ వర్షాలు : ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇవాళ రాయలసీమలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి వాతావరణం అల్లకల్లోలంగా మారనుంది. గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మత్స్యకారులు తిరిగి రావాలని ఆదేశాలు : వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అప్రమత్తమైంది. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తున్నందున సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. వాతావరణం కుదుటపడే వరకు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు.. శశీ థరూర్ కౌంటర్

ఓ విఫల వ్యక్తి విజయం కోసం కాంగ్రెస్ పదే పదే ప్రయత్నిస్తోందన్న ప్రధాని కామెంట్స్‌పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశ యువ ఓటర్లలో రాహుల్ గాంధీ నూతన ఉత్తేజాన్ని రాజేశారని శశిథరూర్ వ్యాఖ్యానించారు. బీజేపీ ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు.

ఈఫిల్ టవర్ వివాదంపై బ్రహ్మవిహారి స్వామీజీ వివరణ.. బాప్స్‌పై

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని అన్నారు. పార్టీకి భిన్నమైన అభిప్రాయాలను తానూ అనేక సార్లు వ్యక్తం చేశానని చెప్పారు. కానీ పార్టీలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరించే విధానాలు, సిద్ధాంతాలు దేశాభివద్ధికి అనుగుణంగా ఉంటాయని ఎంపీ శశిథరూర్ తెలిపారు. అందుకే తాను పార్టీ విధానాలకు మద్దతు ఇస్తున్నానని చెప్పారు. బీజేపీతో ధీ అంటే ధీ అనేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'తన విఫల ఉత్పత్తి కోసం యావత్ దేశాన్ని కాంగ్రెస్ ఇంకా ఎంత కాలం పణంగా పెడుతుందో నాకు అర్థం కావట్లేదు. తమ నేతను లాంఛ్ చేసేందుకు కాంగ్రెస్ చేసినన్ని ప్రయత్నాలు శ్రీహరికోటలో (రాకెట్ ప్రయోగ కేంద్రం) కూడా జరిగి ఉండవు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

అమితాబ్ బచ్చన్ నివాసం, ముంబయి మేయర్ ఆఫీస్ కు బాంబు బెదిరింపులు- అప్రమత్తమైన అధికారులు

ముంబయి మున్సిపల్ కార్పొరేషన్, సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ నివాసం, గాయకుడు దిల్జిత్ దోసాంజ్ కచేరీ జరిగే ప్రదేశంలో బాంబు దాడులు చేస్తామని దుండగులు శుక్రవారం ఈమెయిల్స్ పంపారు. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. మహారాష్ట్ర ముంబయిలోని వివిధ ప్రాంతాలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ నివాసం, గాయకుడు దిల్జిత్ దోసాంజ్ కచేరీ జరిగే ప్రదేశంలో బాంబు దాడులు చేస్తామని దుండగులు శుక్రవారం ఈమెయిల్స్ పంపారు. అక్టోబర్ 31, నవంబర్ 27 తేదీల్లో వివిధ ప్రాంతాల్లో పేలుళ్లు జరుపుతామని దుండగులు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ మెయిల్స్ నేపథ్యంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, ఆయా ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించింది.

పోలీసుల సమాచారం ప్రకారం,

డిప్యూటీ మేయర్ సంజయ్ ఘాడీకి పంపిన ఈమెయిల్‌లో, అక్టోబర్ 31న ఒక పాఠశాలపై గ్రెనేడ్ దాడి చేస్తామని, నవంబర్ 27న మహాలక్ష్మి రేస్ కోర్స్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటామని దుండగులు పేర్కొన్నారు. ఆ ఈమెయిల్‌లో ఖలిస్థాన్ నేషనల్ ఆర్మీ, బబ్బర్ ఖల్సా అనే సంస్థల పేర్లను పేర్కొన్నారు. "ముంబయి మేయర్ కార్యాలయం మధ్యాహ్నం 3.11 గంటలకు, ఆ తర్వాత అమితాబ్ బచ్చన్ జల్సా నివాస్ మా లక్ష్యం. 1984 అల్లర్లకు మేం ప్రతీకారం తీర్చుకుంటాం. నవంబర్ 27న మహాలక్ష్మి రేస్ కోర్స్ ను పేల్చివేస్తాం" అని మెయిల్ లో పేర్కొన్నారు. వాటితో పాటు, గురునానక్ సింగ్, కొంకణ్ షా వాలా, డాక్టర్ గుర్నీర్వర్ సింగ్, ఖాన్ రాజ్‌దా, ప్రొఫెసర్ గురుకల్ సింగ్, ఖేమ్ కరణ్, గుర్‌గార్ సింగ్ పేర్లను ప్రస్తావించారు.ఆ ప్రాంతాల్లో టైట్ సెక్యూరిటీ బాంబు బెదిరింపు నేపథ్యంలో, సదరు సందేశం ఎంతవరకు నిజమో నిర్ధరించేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు, అలాగే పంపిన వ్యక్తిని గుర్తించేందుకు భద్రతా సంస్థలు దృష్టి సారించాయని అధికారులు తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యగా, మేయర్ కార్యాలయం, మహాలక్ష్మి రేస్‌కోర్స్, నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలు, ఈమెయిల్‌లో పేర్కొన్న ఇతర ప్రాంతాల వద్ద భద్రతను, నిఘాను గణనీయంగా పెంచనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ప్రధాన కార్యాలయంలోని మేయర్ కార్యాలయంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు.కోల్ కతాలోని విమానాశ్రయానికి బాంబు బెదిరింపుఇదిలా ఉండగా, బంగాల్ , దిల్లీలో కూడా కొన్ని చోట్ల శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. కోల్ కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని బోర్డింగ్ గేట్ వద్ద బాంబ్ పెట్టినట్లు టిష్యూ పేపర్ పై రాసి ఉండటాన్ని టాయ్ లెట్ సిబ్బంది గుర్తించింది. వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఎయిర్ పోర్టు అంతటా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

(ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు. ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టే పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు తనకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ ఎం.ఏ.సలీం, తమిళనాడు డీజీపీ మహేశ్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలినీ సింగ్, లక్షద్వీప్ ఏడీజీపీ బి.శంకర్ జైస్వాల్, కేరళం ఐజీ అజితా బేగం, ఏపీ ఐజీపీ రవికృష్ణ, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించాలని సూచించారు.

మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మాణం

హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలన్నీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్ విధానంలో డ్రా నిర్వహించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను మరింత పెంచవచ్చని పేర్కొన్నారు. లాటరీ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పుడైనా చూసుకునేలా యూట్యూబ్‌లో పెట్టాలన్నారు. క్యూర్ పరిధిలో మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.



ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం భూములు గుర్తింపు

ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం మొదటి విడతలో మిగిలిన నియోజకవర్గాలతో పాటు రెండు, విడతల కోసం యుద్ధప్రాతిపదికన స్థలాలు గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇందిరమ్మ టవర్లు నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని నియోజకవర్గాల్లో భూములు గుర్తించాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. భూముల గుర్తింపు నుంచి నిర్మాణాలు పూర్యయ్యే వరకు ప్రతీ దశలోనూ నిర్దిష్ట కార్యాచరణతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, గృహనిర్మాణ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తదుపరి విడతలో కొత్త దరఖాస్తుదారులు

ఇటీవల ప్రతి అపార్ట్ మెంట్ కు సంబంధించిన భూమిలో వాటాను సైతం రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. వచ్చే ఏడాది బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారికి తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని ప్రకటించారు.

మారుమూల గ్రామం నుంచి పారా అథ్లెటిక్స్‌లో ప్రపంచ విజేతగా – దీప్తి జీవాంజి సక్సెస్ స్టోరీ

మొదటి పేజీ తరువాయి

గోల్డ్ మెడల్ సాధించి ముప్పన్నెల్ల జెండా ఎగురవేసింది. తెలంగాణలోని మారుమూల గ్రామం నుంచి పారా అథ్లెటిక్స్‌లో మేటి క్రీడాకారిణిగా ఎదిగిన దీప్తి. ఎంతో మంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆమె స్టోరీ ఇప్పుడు చూద్దాం. దీప్తి జీవాంజిది వరంగల్ జిల్లా కల్లెడ స్వస్థలం. తల్లిదండ్రులు యాదగిరి, ధనలక్ష్మి. సాధారణ కూలీ కుటుంబం. కడు పేదరికం, మారుమూల గ్రామీణ నేపథ్యం, తన రూపం, మానసిక స్థితి చూసి నలుగురూ చేసిన వెక్కిరింపులు. ఇవేవీ ఆమె పట్టుదలకు అడ్డుకట్ట వేయలేకపోయాయి. అవమానాలన్నింటినీ దిగమింగుకుని అథ్లెటిక్స్‌లో అడుగుపెట్టింది. పాఠశాల దశలోనే ఆమెలోని పరుగు ప్రతిభ గుర్తించిన పీఈటీ టీచర్ ప్రోత్సాహంతో జర్నీ మొదలు పెట్టింది దీప్తి. కోచ్ పుల్లెల గోపీచంద్ సహకారం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ ఎన్, రమేశ్ మార్గనిర్దేశం, ఈనాడు సీఎస్ఆర్ లక్ష్య కార్యక్రమం అండతో మేటి రన్నర్‌గా ఎదిగింది. నేడు ప్రపంచ స్థాయిలో పతకాలు అందుకుంటోంది. జపాన్ వేదికగా జరిగిన ఆసియా పారా గేమ్స్ మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని రికార్డు నెలకొల్పింది. 400 మీటర్ల రేసులో గోల్డ్ మెడల్ : తొలినాళ్లలో స్థానిక వేదికలకే పరిమితమైన దీప్తి, అనతికాలంలోనే ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటింది. 2022లో మొరాకో వేదికగా జరిగిన ప్రపంచ పారా గ్రాండ్ ప్రిలో టీ-20 విభాగం 400 మీటర్ల రేసులో గోల్డ్ మెడల్ సాధించి తొలి అంతర్జాతీయ పతకం అందుకుంది. అదే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన వర్చుస్ ఆసియానియా పోటీల్లో 200, 400 మీటర్ల విభాగాల్లో 2 స్వర్ణాలు కైవసం చేసుకుంది. 2023 పారా ఆసియా గేమ్స్‌లో 400 మీటర్ల రేసును 56.69 సెకన్లలో పూర్తి చేసి ఆసియా రికార్డు సృష్టించింది. ప్రపంచ వేదికలపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. దీప్తి పుట్టినప్పుడు తల చిన్నగా ముక్కు పెదాలు పెద్దగా ఉండటంతో ఇరుగు పొరుగు ఎగతాళి చేస్తూ మాట్లాడేవారు. అనాథాశ్రమంలో వదిలేయమంటూ సలహాలు ఇచ్చారు. దీప్తి తల్లిదండ్రులు మాత్రం అవేం పట్టించుకోలేదు. వారి అండతో ఆ విమర్శలన్నింటినీ గెలుపు మెట్లుగా మలచుకుంది. పారిస్ పారాలింపిక్స్‌లో సాధించిన విజయంతో పాటు తన క్రీడా ప్రస్థానాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత క్రీడా పురస్కారం అర్జున అవార్డుతో గౌరవించింది. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ప్రపంచ క్రీడా మహా సమ్మేళనమైన పారిస్ పారాలింపిక్స్-2024లో దీప్తి జీవాంజి దేశం గర్వించేలా చేసింది. మహిళల 400 మీటర్ల టీ20 ఫైనల్ ఉత్కంఠభరిత పోరులో ప్రతిభ కనబరుస్తూ కాంస్యం సొంతం చేసుకుంది. ఈ రేసును కేవలం 55.82 సెకన్లలో అత్యుత్తమ వ్యక్తిగత వేగం రికార్డ్‌ను నమోదు చేసింది. పారిస్ పారాలింపిక్స్‌లో పతకం సాధించిన ఏకైక తెలుగమ్మాయిగా చరిత్ర సృష్టించి తెలుగు రాష్ట్రాల కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లింది. ఒకప్పుడు తన రూపాన్ని చూసి నవ్విన వారే ఇప్పుడు ఆమె సాధించిన అద్భుతాలకు సెల్యూట్ చేస్తున్నారు. కష్టాలెన్ని ఎదురైనా, పట్టుదల ఉంటే శిఖరాలను కూడా అధిరోహించవచ్చనడానికి దీప్తి జీవాంజి జీవితం నిదర్శనంగా నిలుస్తోంది.



విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి

మొదటి పేజీ తరువాయి



భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు. "గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి. ఈ రోజు, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉంది. మనల్ని విభజించాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా మనం సమాజాన్ని ఏకం చేయాలి. మన పౌరుల్లో ఆత్మనిర్భరత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. ఈ లక్ష్యాల కోసం మనం మరింత చురుకుగా వ్యవహరించాలి." వ్యక్తిగత పురోగతి అనేది జాతీయ అభివృద్ధికి ఒక సాధనంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద బోధనలను, ధ్యాత్మిక వృద్ధిని దేశాభివృద్ధికి అనుసంధానించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాఃׂ' అనే వేద మంత్రాన్ని చెబుతూ, దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "మిత్రులారా మన వేదాలు మనకు 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాఃׂ' అని పిలుపునిస్తున్నాయి. అంటే దేశ శ్రేయస్సును కోరుకునేవారిగా, మనం దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా తీర్చిదిద్దాలి. స్వామి చిన్మయానంద తన జీవితాంతం ఈ మంత్రాన్నే స్ఫూర్తిగా తీసుకుని జీవించారు. ఆధ్యాత్మిక విషయాల గురించి ఆయన ఎంతటి అంకితభావంతో మాట్లాడేవారో, జాతీయ అంశాల గురించి కూడా అంతే ఉత్సాహంతో, స్పష్టతతో మాట్లాడేవారు. ఎ

మిర్యాలగూడలో విద్యార్థులకు వన్ టౌన్ పోలీసులు ఓపెన్ హౌస్..

విద్యార్థులకు అవగాహన..

మిర్యాలగూడ అక్టోబర్ 23,(ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

మిర్యాలగూడ ఒకటవ పట్టణపోలీస్ స్టేషన్ ఆవరణలోఅమరవీరుల సంస్మరణ సందర్భంగా మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ నాగభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఓపెన్ హౌస్ అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన రోడ్డు భద్రత ,నేరాల నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలో మరియు స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం వారి స్ఫూర్తితో బాధ్యతగల పౌరులుగా ఎదిగటమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్లకు అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య విరుద్ధం

: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా

– వైసీపీ అభ్యర్థులను అడ్డుకున్నారని ఆరోపణ..

– ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి

తుని, అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్:

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి నిమిషం కీలకమైనప్పటికీ, తనను రెండు రోజులుగా గృహ నిర్బంధంలో ఉంచారని ఆరోపించారు. శుక్రవారం తుని ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు.

తొండంగి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసేందుకు తమ పార్టీ ప్యానల్‌కు చెందిన 25 మందిని తీసుకెళ్లినట్లు రాజా తెలిపారు. అయితే, అభ్యర్థులను బెదిరించి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. పైడికొండ గ్రామంలోనూ తమను అడ్డుకుని నామినేషన్ పత్రాలను లాక్కున్న పరిస్థితి ఎదురైందన్నారు. తమ ప్యానల్ అభ్యర్థులందరినీ ఒకేసారి నామినేషన్లు వేయించేందుకు ధైర్యంగా



తీసుకెళ్లామని, అక్కడ సుమారు 1,500 మంది తమను అడ్డుకున్నారని చెప్పారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు ఇబ్బందులకు గురిచేశారని, చివరకు ఎంపీడీవో కార్యాలయంలోకి అడుగుపెట్టి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కూడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. తాను 1,500 మందితో అక్కడికి వెళ్లినట్లు దుష్ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. తమను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని దాడిశెట్టి రాజా ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉండే కాకినాడ జిల్లాలో ఇటువంటి పరిస్థితులు కొనసాగితే, తమ పార్టీ శ్రేణులు కూడా అదే విధంగా వ్యవహరించాలని భావిస్తే భావితరాల భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగాలని కోరారు. తమను నామినేషన్లు వేయకుండా అడ్డుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను నిర్బంధించే పరిస్థితులు అమానుషమని, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాజా అన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు.

ధరల పెరుగుదలను ప్రస్తావిస్తూ.. గతంలో కిలో బియ్యం ధర రూ.50 ఉన్నప్పుడే 'బాదుడే బాదుడు' అని విమర్శించారని, ప్రస్తుతం కిలో బియ్యం ధర రూ.80కి చేరడంతో ప్రజలపై మరింత భారం పడుతోందని అన్నారు. నూనె ధర రూ.120 ఉన్నప్పుడు విమర్శలు చేసినవారు, ఇప్పుడు దాని ధర రూ.190కి పెరిగిన విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని దాడిశెట్టి రాజా విజ్ఞప్తి చేశారు.

పెంటకోట ఎంపీటీసీ అభ్యర్థిగా బొంది లోవతల్లి నామినేషన్

చిక్కాల రామారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి రాక





పాయకరావుపేట, అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట మండలంలోని పెంటకోట ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గ్రామానికి చెందిన బొంది లోవతల్లి నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆమె మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. వచ్చే నెలలో జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ఈ నామినేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, మాజీ జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, జగత శ్రీనివాస్, చేపల దేవుడు, చిక్కాల సూర్యనారాయణ, వంగలపూడి రామారావు, పన్నీరు పాపారావు, దోమాడ సుందరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రూ.19 కోట్లతో రామంతాపూర్ పెద్ద చెరువుకు మహర్దశ

- శరవేగంగా సాగుతున్న సుందరీకరణ పనులు పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 23 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడుతోంది. రామంతాపూర్ పెద్ద చెరువు రూపురేఖలు మార్చే లక్ష్యంతో హైడ్రా చేపట్టిన సుందరీకరణ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు 18.23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.19 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.చెరువులో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల తీరును సమీక్షించారు. చెరువు పరిరక్షణతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను పరిశీలిస్తూ, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగాలని సూచించారు



చెరువులు నగరానికి జీవనాధారమని, వాటి పరిరక్షణ భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి పూర్తయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వాతావరణ ప్రజల అవసరాలకు అనుగుణంగా చెరువు అభివృద్ధి పనులు ముందుకు సాగాలని స్పష్టం




చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో. రూ.19 కోట్ల నిధులతో రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి దిశగా అడుగులు పడుతుండటంతో స్థానిక ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఘన స్వాగతం

- అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు

(ప్రజా న్యూస్ అక్టోబర్ 23 అందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)



తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్న అలయ్ బలయ్ కార్యక్రమం తడంపల్లి ఎక్స్‌రోడ్డులోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహను పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం సోదరభావం, ఐక్యతను చాటిచెప్పే వేదికగా నిలిచింది.

షకీబ్ ఎలక్ట్రీషియన్స్ షాప్ ప్రారంభం

- జోగిపేటలో షకీబ్ ఎలక్ట్రీషియన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

(ప్రజా న్యూస్ అక్టోబర్ 23 అందోల్ ప్రతినిధి మహమ్మద్ అబేద్)



ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టీ వై జె ఎఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ అబిద్ పాల్గొని షాప్ ప్రారంభోత్సవంలో సందడి చేశారు. ఈ సందర్భంగా షకీబ్‌కు శు భాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానికులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని షకీబ్‌కు అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రికల్ షాప్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎండి షకిల్ ఎండి ఉమర్ ఎండి హుస్సేన్ పాల్గొనడం జరిగింది

తుని మండలంలో 128 నామినేషన్లు దాఖలు

- 24 ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ నుంచి 53, వైఎస్సార్‌సీపీ నుంచి 59 నామినేషన్లు

తుని, అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్:



తుని మండలంలోని 24 ఎంపీటీసీ సెగ్మెంట్లకు సంబంధించి మొత్తం 128 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. వీటిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి 53, వైఎస్సార్‌సీపీ నుంచి 59, జనసేన నుంచి 14, బీజేపీ నుంచి రెండు నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. నామినేషన్ల పరిశీలన ఈ నెల 24వ తేదీ ఉదయం 8 గంటల నుంచి తుని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రారంభం కానుంది. పరిశీలన అనంతరం ఆమోదయోగ్యమైన నామినేషన్ల వివరాలను కార్యాలయ నోటీసు బోర్డులో ప్రదర్శించనున్నట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.నామినేషన్లను ఉపసంహరించుకోవాలనుకునే అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నిర్ణీత దరఖాస్తును సమర్పించి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. బి-ఫారం పొందిన అభ్యర్థులు కూడా అదే రోజు సాయంత్రం 3 గంటల్లోపు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) లేదా సహాయ రిటర్నింగ్ అధికారి (ఏఆర్వో)కు అందజేయాలని సూచించారు.

రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధాశ్రమంలో ఫ్రూట్స్ పంపిణీ చేసిన అభిమానులు

మిర్యాలగూడ అక్టోబర్ 23 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)



పాన్ ఇండియా స్టార్ రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్డే సెలెబ్రేషన్స్ మిర్యాలగూడ రాజీవ్ చౌక్ దగ్గర చేసిన అనంతరం అవంతిపురం అనాథ వృద్ధ ఆశ్రమం దగ్గర కూడా కేక్ కట్ చేసి వారికి ఫ్రూట్స్ అలాగే కేక్ పంపిణి చేసిన మిర్యాలగూడ ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గం అధ్యక్షులు కూరపాటి వరుణ్, కలకొండ శివ, జానీ, వినోద్, అభిరామ్, పర్వేజ్ అఖిల్,సూర్య,పవన్,శ్రీధర్, నాగరాజు,అజ్జు, సాయి,విజయ్, సైదులు, శ్రీకాంత్ రెడ్డి, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

నందిపాడు బైపాస్ వద్ద ఇక రోడ్డు ప్రమాదాలకు చెక్!



మిర్యాలగూడ అక్టోబర్ 23 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి .వెంకటయ్య)

మిర్యాలగూడ నందిపాడు జంక్షన్ వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి రూ. 37.95 కోట్ల నిధులు మంజూరు.. అండర్‌పాస్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..

నిర్మాణ పనులకు కొత్తగా టెండర్లు పిలవాలని ఆదేశాలు..

నందిపాడు జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలకు త్వరలో పరిష్కారం...

వాహనదారులకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం..

నిధుల మంజూరుపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు జిల్లా నాయకులు...

డిండి ఆయకట్టు పంటలను కాపాడేందుకు కల్వకుర్తి నీటిని వెంటనే విడుదల చేయాలి.

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే బాలునాయక్ విజ్ఞప్తి

దేవరకొండ, అక్టోబర్ 23. ప్రతినిధి జెట్టి శంకర్ యాదవ్ ప్రజా న్యూస్

తీవ్ర వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్ నీ ఓ ప్రభావంతో డిండి రిజర్వాయర్లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటి పోవడంతో ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాదులో ఆయన నివాసంలో ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలిసి దేవరకొండ నియోజకవర్గం లోని డిండి ఆయకట్టు కింద పంటలు ఎండిపోయిన దశకు చేరుకోవడంతో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్ కు వెంటనే నీటిని విడుదల చేసి పంటలు ఎండి పోకుండా రైతన్నను ఆదుకోవాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా డిండి ప్రాజెక్టు పరిధిలోని నీటి కొరత తీవ్రంగా ఉందని దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఇప్పటికే పంటలపై వర్షాభావ ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఆలస్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించి పంట నష్టాన్ని నివారించేందుకు అత్యవసర ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని



ప్రభుత్వం స్వతర నిర్ణయం తీసుకొని డిండి ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు,

విద్యార్థుల్లో నైతిక విలువలే సమాజానికి బలమైన పునాది...

"మంచి మార్కులతో పాటు మంచి మనిషిగా ఎదగడం కూడా ముఖ్యం"

పెందుర్తి పోలీస్ స్టేషన్.

విశాఖపట్నం, అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్,పి.ఎం. నాయుడు.



పోలీస్ కమిషనరేట్ డే సందర్భంగా, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, పెందుర్తి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కాళీ ప్రసాద్ పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు "సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంలో పోలీసుల పాత్ర" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత, పరస్పర గౌరవం, మానవత్వం వంటి మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, ప్రవర్తనలోనూ ఆదర్శంగా నిలవాలని తెలిపారు."పిల్లలూ! మీలో ఎంతమంది నిజం మాట్లాడాలని అనుకుంటున్నారు? ఇతరులకు సహాయం చేయాలని అనుకుంటున్నారు? మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అనుకుంటున్నారు?" అంటూ విద్యార్థుల్లో ఆలోచనను రేకెత్తించారు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా జీవించడం, కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను గౌరవించడం తమ జీవిత లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

దసరా సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జమ్మి ఆకులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆప్యాయంగా ముచ్చటించారు.

పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్వర్ వెంటనేరాజీనామా చేయాలి.



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 23: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

ఈరోజు సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య కాపాడాలని రాజ్యాంగాన్ని రక్షించుకుందామని. ఎన్నికల వ్యవస్థను కాపాడాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం తన ఇష్టానుసారంగా తొలగింపు చేస్తుందని దేశవ్యాప్తంగా 13 వేల కోట్ల పైచిలుకు ఓట్లను తొలగించడం జరిగిందని వాటిని వెంటనే పునరుద్ధరించాలని ఎస్ఆర్ఐ ప్రక్రియ నిలిపివేయాలని ఎన్నికల వ్యవస్థను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కుమార్ను చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అర్జున్, డివైఎఫ్ఐజిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, సిఐటియు నాయకులు మల్లేశం, శ్రీనివాస్,శేఖర్, నందు, మహేందర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

సీపీఎం నాయకుడు కుందేటి కోటయ్య భౌతికకాయానికి కాంగ్రెస్ నాయకుల నివాళులు

కోటయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం.. కుటుంబ సభ్యులకు పరామర్శ

త్రిపురారం మండలం, అక్టోబర్ 23, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం:

త్రిపురారం మండల కేంద్రానికి చెందిన సీపీఎం నాయకుడు కుందేటి కోటయ్య మృతి పట్ల మండల కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కోటయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి కోటయ్య భౌతికకాయానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటయ్య మృతి బాధాకరమని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, కోటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, యువ నాయకులు మజ్జిగపు శ్రీనివాస్‌రెడ్డి, పడిశల శేఖర్, శ్రీను, సీపీఎం నాయకులు దైద శ్రీను, పవనగుండ్ల నారాయణ, మట్టయ్య తదితరులు పాల్గొని కుందేటి కోటయ్యకు



నివాళులర్పించారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి

- SIR ను ఆపివేయాలి - తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.

- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్ - సుందరయ్య భవన్ నుండి ఐబి వరకు నిరసన ప్రదర్శన





(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

ఈ సందర్భంగా బి మల్లేష్ మాట్లాడుతూ దేశంలో 13 కోట్ల ఓట్లకు ప్రధాన కారకులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని ఎస్ఐఆర్ ను ఆపివేయాలని తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కావాలని తొలగించడం అన్యాయం అన్నారు. తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని ఢిల్లీలో పోరాటం చేస్తుంటే నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదన్నారు. ఎన్నికల అధికారిని తొలగించే వరకు పోరాటం ఆగదని ప్రజా సంఘాలు మేధావులు కలిసి ఐక్య ఉద్యమం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు ప్రజాసంఘాల నాయకులు ఏ మానిక్ ఎం నర్సింలు అశోక్ రమేష్ గౌడ్ బాబురావు అర్జున్ మంజుల ఆశన్న గౌడ్ సువర్ణ మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు..

పెద్దదేవులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సమావేశం

- అర్హులైన పట్టభద్రులంతా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కృషి చేయాలి: కాంగ్రెస్ నాయకుల పిలుపు

త్రిపురారం మండలం, అక్టోబర్ 23, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం:

నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండఖమ్మంవరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిన అవసరంపై చర్చించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదును బాధ్యతగా తీసుకోవాలని నాయకులు సూచించారు. ఉమ్మడి నల్గొండఖమ్మంవరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా నిలిచి ఆయన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, గొపగాని శ్రీనివాస్, బిట్టు రవి, బహునూతల నరేందర్, అనుముల అనంతరెడ్డి, అంబటి రాము, గుండెబోయిన నాగేష్, డ్రిప్ వెంకట్‌రెడ్డి, వీరయ్య,



శ్యామ్‌రెడ్డి, ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయిని సంతోష్, చందానబోయిన గణేష్, వార్డు సభ్యులు కందుకూరి భరత్, చందానబోయిన సోమయ్య, చందానబోయిన దుర్గయ్య, సింగం మురళి, అంబటి భూషయ్య, గుండెబోయిన రామయ్య, శ్రీకాంత్, శంకర్, మహేష్, శరత్, అంతయ్య, మల్లయ్య, ఉపేందర్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ మేనమామ కాదు, కంసమామ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత కుటుంబ సభ్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని, ఆయన మేనమామ కాదు.. మహిళల కన్నీళ్లకు కారణమవుతున్న 'కంసమామ' అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోసం 'అక్కాచెల్లెమ్మలు' అంటూ ఓట్లు వేయించుకుని, తీరా గద్దెనెక్కిన తర్వాత సొంత చెల్లిని, తల్లిని కూడా రోడ్డున పడేశారని ఆమె ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జగన్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. "ఒక నాయకుడి వ్యక్తిత్వం ఆయన మాటల్లో కాదు, చేతల్లో కనిపిస్తుంది. సొంత చెల్లెలు షర్మిల తన కుమార్తె వివాహానికి శుభలేఖలు పంచుతుంటే, ఆ వివాహం జరగకుండా అడ్డుకునేందుకు కన్నతల్లితోనే రాయబారాలు నడపడం జగన్ వికృత మనస్తత్వానికి నిదర్శనం. ఎన్నికల ముందు 'నేను మీ జగన్ మామను' అని చెప్పుకున్న వ్యక్తి, ఇప్పుడు సొంత మేనకోడలి పెళ్లిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? ఇది మేనమామ లక్షణం కాదు, కంసమామ వైఖరి" అని గళ్ళా మాధవి మండిపడ్డారు. గతంలో జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని నిలబెట్టేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన షర్మిలను, అండగా నిలిచిన తల్లి విజయమ్మను అధికారం రాగానే అవమానించి బయటకు పంపారని ఆమె ఆరోపించారు. "ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ వంటి మహనీయులు ఏలిన గడ్డ ఇది. అలాంటి చోట సొంత చెల్లికి దక్కాల్సిన హక్కులను కాలరాస్తూ, మహిళా సాధికారత గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదం" అని విమర్శించారు. జగన్ చర్యలను వైసీపీ నేత పేర్ని నాని సమర్థిస్తున్నారంటూ గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "గతంలో ప్రజలను కలవకుండా పరదాలు కట్టుకుని తిరిగిన జగన్‌కు, ఇప్పుడు మేనకోడలి పెళ్లికి అపరిచితులు వస్తారంటూ భద్రతా కారణాలు గుర్తుకొచ్చాయా? తప్పును సమర్థిస్తే రేపు సొంత కుటుంబంలోనే పేర్ని నానికి గౌరవం దక్కదు" అని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కుటుంబాలను కలుపుతూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుంటే, జగన్ మాత్రం "విభజించు-పాలించు" అనే సిద్ధాంతంతో సొంత కుటుంబాన్నే ముక్కలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. తన కుటుంబంలోని ఆడబిడ్డలకే కనీస గౌరవం ఇవ్వలేని జగన్‌కు 'మామ', 'అన్న' అని పిలిపించుకునే నైతిక హక్కు లేదని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి..

- ఈనెల 25 26 తేదీల్లో రెండు రోజులు హైదరాబాదులో భారీ ధర్నా.

- సదాశివపేటలో గోడపత్రిక ఆవిష్కరణ. - CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్..

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 42 వేల రూపాయలు నిర్ణయించాలని ఈనెల 25 26 తేదీల్లో రెండు రోజులపాటు మల్టిపుల్ డేస్ హైదరాబాదులో భారీ ధర్నా ఉంటుందని ఈ ధర్నాలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు..హైదరాబాద్లో రెండు రోజులపాటు మల్టిపుల్ డేస్ ధర్నా కార్యక్రమం సంబంధించిన గోడపత్రికను సదాశివపేట జఒఖ ఆఫీసులో



ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి అన్నారు పెట్టుబడుదారుల సంక్షేమం కోసం వారి లాభాల కోసం కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ తెచ్చినయని అన్నారు. తక్షణం వాటిని చేయాలని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా 42 వేల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సంవత్సర పరిష్కారం కోసం రెండు రోజులపాటు హైదరాబాద్లో జరిగే భారీ ధర్నాలు లో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీల మల్లేశం, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రకాష్, నందు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి 40 ఏళ్లు..

రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు



దేశ వైద్య విద్యారంగంలో ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 40 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని రూబీ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం విజయవాడలో మీడియాకు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా 1986 నవంబర్ 1న ఏర్పాటైన ఈ సంస్థ, 2026 నవంబర్ 1 నాటికి 40 వసంతాలు పూర్తి చేసుకోనుందని ఆయన తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, అక్టోబర్ 26వ తేదీ సోమవారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో రూబీ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు.
గత నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మంది వైద్యులను, ఆరోగ్య నిపుణులను దేశానికి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానికి దక్కుతుందని వీసీ చంద్రశేఖర్ కొనియాడారు. ఈ చారిత్రక వేడుకలకు దేశంలోని ప్రముఖ వైద్యులు, పూర్వ విద్యార్థులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

యనమల రామకృష్ణుడిని పరామర్శించిన కూటమి నేతలు

కాకినాడ ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న ప్రజాప్రతినిధులు





తుని, అక్టోబర్ 23 ప్రజా న్యూస్ నెట్వర్క్:
గుండె సంబంధిత అనారోగ్యంతో కాకినాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు యనమలను పరామర్శించిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకోవాలని నేతలు ఆకాంక్షించారు.

రాష్ట్రాభివృద్ధికి జగనే అడ్డంకి

: ప్రభుత్వ విప్ బొండా ఉమ



రాష్ట్ర అభివృద్ధిని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడమే వైసీపీ అధినేత జగన్ ఏకైక అజెండా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే జగన్ 'క్రిమినల్ లిటిగెంట్'గా మారి, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకుని ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలను ఆపేందుకు వైసీపీ 59 కేసులు వేసిందని ఆరోపించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం నుంచి అందాల్సిన సుమారు రూ. 12,500 కోట్ల నిధులను రాకుండా చేయడమే జగన్ కుట్ర అని బొండా ఉమ మండిపడ్డారు. "నేడు ఎన్నికలు జరిగితే వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం. అందుకే నామినేషన్ల ప్రక్రియ మొదలైన నాటి నుంచే దౌర్జన్యాలకు తెరలేపారు. పుంగనూరు, తిరుపతి, నగరి, రాయచోటి వంటి ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టడం, రాళ్లు, కర్రలతో దాడులు చేయడం వంటి అరాచకాలకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు కూడా స్పష్టంగా ఉన్నాయి" అని ఆయన పేర్కొన్నారు.2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ బెదిరింపులు, కిడ్నాపులు, హత్యాయత్నాలతో 24 శాతం స్థానాలను బలవంతంగా ఏకగ్రీవం చేసుకుందని బొండా ఉమ గుర్తుచేశారు. "పుంగనూరులో 85 స్థానాలకు గానూ 84, మాచర్లలో 77 స్థానాలకు గానూ 74 స్థానాలను ఏకగ్రీవం చేసుకున్న నీచ చరిత్ర జగన్‌ది. 2014లో చంద్రబాబు హయాంలో కేవలం 1 శాతం మాత్రమే ఏకగ్రీవమయ్యాయి. దొంగే దొంగ అన్నట్లుగా, తను చేసిన అరాచకాలను ఇతరులపై నెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నారు" అని విమర్శించారు.సొంత బాబాయిని హత్య చేయించి, 'నారాసుర రక్తచరిత్ర' పేరిట దుష్ప్రచారం చేసిన వ్యక్తి జగన్ అని, గతంలో ఇచ్చిన హామీల్లో 85 శాతం అమలు చేయకుండా ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ 27 నెలల్లో రూ. 1,60,000 కోట్లను సంక్షేమానికి ఖర్చు చేస్తూ, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పరాజయం తప్పదనే భయంతోనే జగన్ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, 2024లోనే వైసీపీ పతనం ప్రారంభమైందని, స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగితే ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని బొండా ఉమ జోస్యం చెప్పారు.

వరంగల్, ఘట్‌కేసర్ వైపు నుంచి వచ్చే వాహనదారులకు ముఖ్య గమనిక



ఉప్పల్ గ్రామంలోని బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన సందర్భంగా ఎన్‌హెచ్-163పై సిఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఈ నెల 24, 25 తేదీలలో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుంది. వరంగల్, ఘట్‌కేసర్ వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనదారులు ఉప్పల్ నల్లచెరువు కట్ట దాటిన తర్వాత మేఫీల్డ్ వద్ద నుంచి ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ చేరుకుని, అక్కడి యూ-టర్న్ ద్వారా హైదరాబాద్‌కు వెళ్లవలసిందిగా సూచించడమైనది.వాహనదారులు ఈ ట్రాఫిక్ మళ్లింపును గమనించి, పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు అందరూ తప్పనిసరిగా సహకరించగలరని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

: చంద్రబాబుపై జగన్ ఫైర్



ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణకాసుర పాలన నడుస్తోందని ఆయన మండిపడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్‌తో పాటు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు.తమ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిందని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు.